పరేడ్‌గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి ఇండియన్ పోలీస్ మెడల్ పొందిన అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్ – అబిడ్స్

ముషీరాబాద్ రెయిన్‌బో హోంలో అనాథ విద్యార్థులకు అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నేత ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు, ముషీరాబాద్ డివిజన్ నాయకులు – కవాడిగూడ

తెలుగు యూనివర్సిటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ –తెలుగు యూనివర్సిటీ

గన్‌ఫౌండ్రీలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీఈవో ఆర్. రోహిణి, పాల్గొన్న సహాయ సంచాలకులు శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలి

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం అంబర్‌పేట, ముషీరాబాద్, నాంపల్లి, గోషామహల్, కార్వాన్, చార్మినార్ తదితర నియోజకవర్గాల్లో ఆనందోత్సాల నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పలు చోట్ల అమర వీరుల స్మారక స్తూపాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. పలుచోట్ల మిఠాయిలు పంచిపెట్టారు. - జోన్ బృందం

- వాడవాడలా తెలంగాణ ఆవిర్భావ సంబురాలు
- అమరవీరులకు ఘన నివాళి
- జాతీయజెండా ఆవిష్కరణలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు
- మిఠాయిలు పంచిపెట్టిన నాయకులు

16వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ప్రభాకర్

నాంపల్లి కోర్టులు, జూన్ 2(నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని నాంపల్లిలోని 16వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల వందన స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత జిల్లా జడ్జి బి. సురేశ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాంపల్లి కోర్టుల న్యాయసేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లాజడ్జి సురేశ్, ప్రిన్సిపాల్ సీబీఐ జడ్జి టి.రఘురాంతో పాటు అన్ని కోర్టుల మెజిస్ట్రేట్లు, జడ్జిలకు కార్యదర్శి అరుణకుమారి క్యాలెండర్, డైరీలను అందించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి రమేశ్, సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది డి.అనంత రఘు, రాజశేఖర్‌గౌడ్, కోశాధికారి లడ్డా, సభ్యులు పాల్గొన్నారు.

కాలెండర్ డైరీని అందుకున్న జడ్జి టి. రఘురాం, బి.సురేశ్, కార్యదర్శి అరుణకుమారి

హెచ్ఆర్సీ కార్యాలయ ఆవరణలో కమిషన్ సెక్రటరీ, సీఈవో రిటైర్డ్ ఐఏఎస్ డీఆర్ గార్గ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ షాబుద్దీన్, పీఆర్‌వో శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించిన కొవ్వత్తుల ప్రదర్శనలో పాల్గొన్న ముఠా జయసింహ, పద్మశాలి ప్రజాసంఘం ముషీరాబాద్ అధ్యక్షుడు సంజీవకుమార్ – చిక్కడపల్లి

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు – మెహిదీపట్నం

రెడ్‌బిల్డింగ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు –అంబర్‌పేట

రాంకోఠి చౌరస్తాలో అవతరణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్, నాయకులు శీలం సరస్వతి అమర్, నరేశ్, బాలకృష్ణ, బాబన్న తదితరులు – సుల్తాన్‌బజార్

తిలక్‌నగర్ చౌరస్తాలో పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు తినిపిస్తున్న ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్– అంబర్‌పేట

ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉప సంచాలకులు జి.వసుంధర తదితరులు – రవీంద్రభారతి

సాహిత్య అకాడమీలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్.బాలాచారి తదితరులు – రవీంద్రభారతి

ఉస్మానియా దవాఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ గోషామహల్ నాయకులు అశీష్‌కుమార్‌యాదవ్, ఆనంద్‌సింగ్ – అబిడ్స్

చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్, ఇతర పోలీస్ అధికారులు

గాంధీనగర్‌లో మిఠాయిలు తినిపించుకుని సంబురాలు జరుపుకుంటున్న జేఏసీ నేతలు – ముషీరాబాద్

మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. మధుకర్, తదితరులు – సుల్తాన్‌బజార్



సరోజినిదేవి కంటి ఆస్పత్రిలో జాతీయజెండాకు వందనం చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం తదితరులు –మెహిదీపట్నం

తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు

తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ నాయకులు – ముషీరాబాద్

ఉద్యమ నాయకుడు ఆర్ శంకర్‌లాల్ యాదవ్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌రాజ్ తదితరులు – అబిడ్స్

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న డి. గోపాల్‌జీ, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్‌రాథోడ్, ఉమాశంకర్ తదితరులు – అబిడ్స్

గన్‌పార్క్‌లోని అమర వీరులకు నివాళి అర్పిస్తున్న కాట్రగడ్డ ప్రసూన – అబిడ్స్

తెలంగాణ భవన్‌లో సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యాద శ్రీనివాస్‌గుప్తా

జాతీయజెండాను ఎగురవేసిన తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు –కవాడిగూడ

వేడుకల్లో పాల్గొన్న బీడీఎల్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు దానకర్ణాచారి, బాబురావు – కాచిగూడ

ఉస్మానియా దవాఖాన ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పలువురు వైద్యాధికారులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

కోఠిలోని ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజ్యలక్ష్మి తదితరులు – సుల్తాన్‌బజార్

నిజాం కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ భీమా –సుల్తాన్‌బజార్

నాంపల్లిలోని తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం భవనం ఆవరణలో.. – సుల్తాన్‌బజార్

శివ్‌బాగ్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించిన బంగారి ప్రకాశ్ తదితరులు. – కార్వాన్

నాంపల్లి గృహకల్ప ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ, జిల్లా శాఖ కార్యదర్శి విక్రమ్‌కుమార్ తదితరులు – సుల్తాన్‌బజార్

చిక్కడపల్లి నగర గ్రంథాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, గ్రంథాలయ ఇన్‌చార్జి పర్సన్ పలని కదిరవన్

సింగరేణి భవన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ కోల్‌మూమెంట్ డాక్టర్ జె.అల్విన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ అధికారులను సత్కరించారు. – తెలుగుయూనివర్సిటీ

108 కొబ్బరి కాయలు కొట్టిన కార్పొరేటర్

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో బీజేపీకి 400కు పైగా పార్లమెంట్ స్థానాలు దక్కాలని జాంబాగ్ కార్పొరేటర్ రామాలయంలో 108 కొబ్బరి కాయలు కొట్టారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు. – అబిడ్స్

నేడు, రేపు అయుర్వేద వైద్యశిబిరం

కాచిగూడ,జూన్ 2: డాక్టర్ శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో లింగంపల్లిలోని రాఘవేంద్రస్వామి దేవాలయం ఎదుట న్యూలైఫ్ అయుర్వేదిక్ అయిల్ థెరపీ సెంటర్‌లో 3, 4 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత అయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ప్రముఖ అయిల్ థెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఆదివారం లింగంపల్లిలో ఆయన మాట్లాడారు. వివరాలకు 8247553984లో సంప్రదించాలని కోరారు.

క్రీడల్లో రాణించి గుర్తింపు తేవాలి

విజేతలతో ప్రిన్సిపాల్ రాంరెడ్డి

కవాడిగూడ,జూన్ 2: క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని దోమలగూడ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంరెడ్డి అన్నారు. ఆదివారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో మూడు రోజులుగా జరిగిన 7 వ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా, పురుషుల టోర్నమెంట్ 2024–25 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ టోర్నమెంట్‌లో 24 జట్లు మహిళల, 24 పురుషుల జిల్లా జట్లు పాల్గొనగా పురుషుల విభాగంలో హైదరాబాద్, మహిళల విభాగంలో ఖమ్మం జుట్లు చాంపియన్‌గా నిలిచాయి. ఆలిండియా అడ్వైజరీ బోర్డు ఈఎస్ఐ, రాష్ట్ర నెట్‌బాల్ సంఘంఅధ్యక్షుడు విక్రమాదిత్యారెడ్డి, కార్యదర్శి మహ్మద్ ఖాజాఖాన్, రామ్మోహన్ గౌడ్, ఎం. విగ్నేశ్, జేఎస్‌రావు, నెట్‌బాల్ క్లబ్ సభ్యులు, మిత్ర స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పాత నేరస్తుల అరెస్టు

సుల్తాన్‌బజార్, జూన్ 2: ఇద్దరు పాత నేరస్తులను అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్, డీఐ మధుకుమార్, ఎస్ఐ రామకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సుల్తాన్‌బజార్ సబ్ డివిజన్ ఏసీపీ శంకర్ వివరాలను వెల్లడించారు. మల్లేపల్లి మంగార్ బస్తీకి చెందిన అబ్దుల్ మన్నాన్ , మహ్మద్ ఖదీర్ ఆటో డ్రైవర్లు. గత నెల 28 న అఫ్జల్‌గంజ్‌లో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న శివకుమార్ మెడలోని బంగారు గొలుసును దొంగిలించారు. శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అఫ్జల్‌గంజ్ క్రైం డీఎస్ఐ రామకృష్ణ నేరస్తులను గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచచి 3.5 తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అయతే బ్దుల్‌మన్నాన్‌పై 22 కేసులు, మహ్మద్ ఖదీర్‌పై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

తెలుగు కీర్తిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

గాయని మంజులకు ఎన్టీఆర్ పురస్కారాన్ని ప్రదానం చేసిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 2 : ఆర్‌కే కళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుగ్గిరాల గోపాల కృష్ణయ్య, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు తెలంగాణ సారస్వత పరిషత్తులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయని మంజుల, కవి వేమూరి అనంతశర్మ లకు ఎన్టీఆర్ పురస్కారాలను ప్రదానం చేశారు. ఆయా రంగాల ప్రముఖులకు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరిట నెలకొల్పిన పురస్కారాలను అందజేశారు. సంఘసేవకులు డాక్టర్ సీహెచ్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ వి.బి. వసంత రాయలు, నటులు మనిక్ పాల్గొని శాస్త్రీయ నృత్యాంశాలు ప్రదర్శించిన చిన్నారులను సత్కరించి, నిర్వాహకులు రంజిత్ చేస్తున్న కృషిని కొనియాడారు.

స్వామి వారి దివ్య లీలలు-1 ఆవిష్కరణ

రవీంద్రభారతి,జూన్ 2 : శ్రీ వేంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో శ్రీ దేవనాథ్ జీయరుస్వామి పర్యవేక్షణలో తిరుమల రచయిత గోవింద దాసు రచించిన శ్రీ వేంకటేశ్వరుని దిశానిర్దేశం స్వామి వారి దివ్య లీలలు–మొదటి సంపుటి ఆవిష్కరణ ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ ప్రభాకర్, ప్రొఫెసర్ టి.గౌరీశంకర్ విచ్చేసి పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంచారు. అనంతరం రమా ప్రభ బృందంచే భజగోవిందం సాంస్కృతిక కార్యక్రమం వీక్షకులను అలరించింది.

గ్రామీణ బ్యాంక్‌లను కలిపి ఒక్కటిగా ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, జూన్ 2 : దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంక్‌లను జాతీయ గ్రామీణ బ్యాంక్‌గా ఏర్పాటు చేయాలని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఆర్‌బీఏ) సెక్రటరీ జనరల్ కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల, ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవికాంత్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ఉపాధ్యక్షుడు భిక్షమయ్య, రామచంద్రరెడ్డి, వెంకటరామయ్య, తిరుపతయ్య, మోహన్‌కుమార్, గోపాల్‌నాయక్, కుంభ వెంకట్‌రెడ్డి, జయరాములు, వేణు నరసింహరాజు పాల్గొన్నారు.

గంజాయి విక్రయానికి యత్నించిన దంపతుల అరెస్ట్

మెహిదీపట్నం, జూన్ 2: గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న దంపతులను ఆదివారం మెహిదీపట్నంలో హుమాయూన్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ తెలిపిన వివరాలు.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దంపతులు సిరాజ్‌ఖాన్(21), రింకూ దోలై దంపతులు. వీరు సంగారెడ్డి ముత్తంగి వద్ద ఓ హోటల్‌లో పనిచేస్తున్నారు. ఆదివారం మెహిదీపట్నం ప్రాంతంలో గం జాయి అమ్మడానికి వచ్చారు. పోలీసులు గమనించి పట్టుకోగా నేరం ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి 1,100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హుమాయూన్‌నగర్ పోలీసులను ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ అభినందించారు.

తెలంగాణ గమనం ..

అబిడ్స్, జూన్ 2 : నిత్యం విధులలో నిమగ్నమై ఉండే జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్‌కు కవితలంటే అమిత ప్రేమ కాగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన కవితను రచించారు.

తెలంగాణ గమనం
తెలంగాణ గమనానికి పది వసంతాలు
తెలంగాణ ముంగిట సంబురాలు
దగాపడ్డ తెలంగాణ బంధనములు తెంచుకుంది
తెలంగాణ చైతన్యం కొత్త పుంతలు తొక్కింది.
తెలంగాణ మట్టి వాసన తాకింది అంబరం
ప్రపంచం వీక్షించింది తెలంగాణ సౌరభం
తెలంగాణ అమరవీరులకు జోహార్‌లు
ఎందరో త్యాగధనులకు నీరాజనాలు
సాధించింది తరచి చూచుకుందాం
సాధించవలసిన దానికొరకు శ్రమ పడదాం
తెలంగాణ జాతి గౌరవాన్ని వెలింగించుదాం
కీర్తి శిఖరాలను ఆవిష్కరించుదాం

(తెలంగాణ రాష్ట్రం అవతరించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా)